

## హరిజనవాడ వినాయకుడిని దర్శించుకున్న మాజి ఎమ్మెల్యే అన్నా

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 06 శనివారం సంపుటి : 29 సంచిక : 207

# శ్రీశైలంలో ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు



అగ్ని న్యూస్,శ్రీశైలం (సెప్టెంబర్ 5): వినాయక చవితిని పురస్కరించుకుని ఆగస్టు 27 వ తేదీ ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ముగిసినట్టు ఆలయ ఈవో శ్రీ నివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి యాగశాలలో పూర్ణాహుతిని నిర్వహించారు. ఈ ఉత్సవాలలో రత్నగర్భ గణపతి స్వామి వారికి, సాక్షి గణపతి స్వామి వారికి, యాగశాలలో నెలకొల్పిన పంచలోహ వరసిద్ధి వినాయక స్వామి వారికి, సాక్షి గణపతి ఆలయంలో నెలకొల్పిన మృత్తిగా గణపతికి వ్రతకల్ప పూర్వక పూజలు మండపారాధనలు, ఉపనిషత్ పారాయణలు, జపానుష్టానాలు, గణపతి హెూమం సాయంకాల పూజలు జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కంటే ముందుగా స్వామి వారి ఆలయంలోని రత్న గర్భ గణపతి స్వామి వారికి అలాగే సాక్షి గణపతి స్వామి వారికి మృత్తిక గణపతి వారికి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. ఈ పూజల అనంతరంయాగశాలలో నెలకొల్పబడిన పంచలోహ వరసిద్ధి వినాయక స్వామి వారికి కూడా విశేష పూజలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కళ్యాణం కోసం జపాలు, నిత్య హెూమ బలిహరణలను చేసి గణపతి హెూమం, జయాది హెూమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి,వసంతోత్సవం, అవబృద కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేలాలు పలు సుగంధ ద్రవ్యాలు మొదలైన ద్రవ్యాలను హెూమ గుండం లోకి ఆహుతి గా సమర్పించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరంజరిగిన అవబృదంలో వరసిద్ధి వినాయక స్వామి వారి పంచలోహ మూర్తికి ఆలయ ప్రాంగణంలో గల

2లో

## నేత్ర పర్వముగా శ్రీవారికి రాధా రమణి నృత్యార్చన

- భక్తి ప్రపత్తులతో శ్రీగిరి గిరి ప్రదక్షిణ
- శ్రీవారి ఆశీస్సులు అందించే కార్యక్రమ ప్రకటన



అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 5): భాద్రపద శుద్ధ త్రయోదశి శుక్రవారం సెప్టెంబర్ 5 శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ గిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నేత్ర పర్వముగా సాగింది. స్థానిక శ్రీ బాపూజీ గో సంరక్షణశాల వద్ద గోపూజ నిర్వహించి పెద్ద సంఖ్యలో మహిళలు గోవిందాయని గోవింద నామస్మరణ చేస్తూ గరుడ హనుమాన్ శంఖ చక్ర త్రిపుంద్రలను చేతబట్టి గిరిప్రదక్షిణ చేసి శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించి అలౌకిక ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో చిన్నారి రాధా రమణి గంధవళ్ళ (10) తన కూచిపూడి నృత్య కౌశలం శ్రీవారికి నృత్య అర్చన చేసి భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. 3.5 కిలోమీటర్ల

2లో

### ఆసుపత్రి ప్రాంగణంలో

## పాములు హల్చల్




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 5): ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం పాముల సంచారంతో ప్రజలు, రోగులు బెంబేలెత్తి పోయారు. రెండు పాములు పెనవేసుకుని ఆడుతుండగా స్థానికులు గమనించారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడం తో అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని పాములను బంధించారు. ఆ సమయంలోనే మరో పాము ఆ ప్రాంతంలో కనిపించింది. స్నేక్ క్యాచర్ నిరంజన్ మూడు పాములను బంధించి స్థానిక

2లో

## హరిజనవాడ వినాయకుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 5): మార్కాపురం టౌన్ 5వ బ్లాక్ నందు హరిజనవాడ రామాలయం గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గిద్దలూరుమాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, అన్నా రాంబాబు ను ఘనంగా స్వాగతించారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనను శేష వస్త్రం తో ఘనంగా సత్కరించారు.

## శ్రీశైలంలో ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

మొదటి పేజి తరువాయి ...

మల్లికా గుండంలో వైదిక శాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్చకులు, వేద పండితులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.మృత్తిగా గణపతికి నిమజ్జనోత్సవం గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా సాక్షి గణపతి ఆలయంలో నెలకొల్పబడిన మృతిగా గణపతి స్వామి వారికి శుక్రవారం నిమజ్జనోత్సవం నిర్వహించడం జరిగిందనీ ఆలయఈవో శ్రీనివాసరావు తెలిపారు.ఈసందర్భంగా మృత్తిక గణపతికి విశేషంగా పూజాదికాలు నిర్వహించబడ్డాయి.

## నేత్ర పర్వముగా శ్రీవారికి రాధా రమణి నృత్యార్చన

మొదటి పేజి తరువాయి ...

గిరిప్రదక్షిణ మార్గం అంతా వివిధ ఆధ్యాత్మిక గీతాలకు నృత్యం చేసింది.ఈ సందర్భంగా గిరి ప్రదక్షిణ కమిటి అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం మాట్లాడుచు చిన్న వయసులో, సూర్య వేడిమికి అలసట చెందక అద్భుత నృత్య గమనం చేయడం చిన్నారిని అభినందించవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని చిరుకానుకతో సత్కరించారు.తండ్రి యోగాచార్య బాలుజీకి తగ్గ తనయ రాష్ట్రస్థాయి ఆర్టిస్టిక్ యోగ లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు తెలిపి దుశ్శాలువాతో సత్కరించారు.

### శ్రీవారి ఆశీస్సులు

శ్రీవారి భక్తులు తమ ఇంట జరుగు వివాహ శుభలేఖ శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీకి ఇచ్చినచో శ్రీ వారి ఆశీస్సులు ఆ నూతన దంపతులకు అందించడం జరుగుతుంది అని శ్రీవారి ఆశీస్సులు అందించే కార్యక్రమ ప్రకటనను గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం ప్రకటించారు. స్థానిక భగీరథ మహర్షి మందిరం వద్ద నూతన దంపతులకు శ్రీవారి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో గిరి ప్రదక్షిణ కమిటీ కోశాధికారి ఓలేటి కృష్ణారావు, సభ్యులు ధనిశెట్టి రాము నాయుడు, కార్య నిర్వాహక సభ్యులు భూమా శ్రీనివాసులు, చీదెల్ల వెంకట ప్రసాద్, సెనెగేపల్లి నాగంజనేయులు, కిషోర్, సుధీర్, దేసు కృష్ణ, రాఘవ రెడ్డి, జూటూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ప్రాంగణంలో పాములు హల్చల్

మొదటి పేజి తరువాయి ...

అటవీ ప్రాంతంలో విడిచిపెడుతున్నట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు పాములను బంధించడంతో ఆసుపత్రికి వస్తున్న రోగులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పాములు కనిపిస్తే చంపకుండా సమాచారం ఇవ్వాలని అటవీశాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హైవేపై కారు దగ్ధం



### - మంటలు అదుపు చేసిన ఫైర్ సిబ్బంది
### - తప్పిన ప్రమాదం

అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 5):హైవేపై కారు దగ్ధమవడంతో పెను ప్రమాదం నుంచి ముగ్గురు తప్పించుకున్నారు.స్థానిక టోల్గేట్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం నెల్లూరు నుంచి ఒంగోలు వస్తున్న రెనాల్ట్ డస్టర్ ఏపి31బిజడ్1116 కారు ఇంజన్ లో ఒక్కసారిగా మంటలు రావడంతో కారు దగ్ధమైంది. ఇంజన్లో మంటలు గమనించిన కారు యజమాని నరసింహారావు వెంటనే భార్య కుమారుడు కారు దిగి పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న టంగుటూరి ఎస్ఐ నాగమల్లేశ్వరరావు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చి హైవేపై భారీ ప్రమాదం జరగకుండా నియంత్రణ చేపట్టారు. ఈ సంఘటనలో పలువురు పోలీసు, అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.



## సెలవు రోజుల్లో ఈతకు వెళ్ళరాదు

అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్5): పట్టణంలోని కొండపేట సగిలేరు వాగు వద్ద సిఐ సి . ఐ సురేష్ ఆదేశానుసారం కానిస్టేబుల్ షేక్ నాయబ్ రసూల్ డ్రోన్ కెమెరా ద్వారా సర్వే నిర్వహించారు.సెలవు దినాలు సందర్భంగా వాగు ప్రవాహం ఉండడంతో ఎవ్వరూ ఈతకు వెళ్లకుండా అర్బన్ సి ఐ సురేష్ ఆధ్వర్యంలో బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం వాగుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని నీటి గుండాలు కూడా ఉన్నాయని సెలవులు దృష్ట్యా విద్యార్థులు, పిల్లలు ఎవరు సరదాగా ఈతకు వెళ్ళవద్దని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కావున తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని అజాగ్రత్త వహించరాదని సిఐ సురేష్ తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అంగన్వాడీ కార్యకర్తకు సన్మానం



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్5):మార్కాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు గజ్జలకొండ సెక్టార్ పరిధిలోని రాయవరం 1 అంగన్వాడీ కార్యకర్త కే విజయ కుమారిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుర్తించి తల్లులు,పిల్లలు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంచడం జరిగింది.

# వాసవి స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్5):వాసవి విద్యానికేతన్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రంగయ్య మాట్లాడుతూ ఈరోజు జాతి గర్వించదగ్గ రోజు మనందరం సర్వేపల్లి రాధాకృష్ణ ను స్మరించుకోవలసిన రోజు అని కొనియాడారు. అలాగే భారతీయ తత్వవేత్త, రాజకీయవేత్త, భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతి,రెండవ రాష్ట్రపతి అని వివరించారు. అలాగే మన దేశ తొలి ఉపాధ్యక్షులు అయిన సర్వేపల్లి ని గౌరవించుకని మనం ముందుకు నడవాలని అన్నారు. గౌరవం అంటే ఇచ్చి పుచ్చుకునేది కానీ గురువు అంటే ప్రత్యేక గౌరవమని కొనియాడారు. విద్యార్థులకు మనం బోధించి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయుడు అంటే నిత్య విద్యార్థి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె రంగయ్య, ఏవో రంజిత్ కుమార్,ఇన్చార్జులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాల్గొని జయప్రదంచేసిన వారందరికీ ప్రిన్సిపాల్ రంగయ్యశుభాకాంక్షలు తెలిపారు.

# బ్రహ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి





అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 5): మండలంలోని దర్గా గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త బ్రహ్మయ్య ఇురువారం బేస్తవారిపేట లో దారుణ హత్యకు ఇురయ్యాడు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు జిల్లా వైసీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుక్రవారం కంభం వచ్చారు. బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కార్యకర్తను హత్య చేసిన నిందితులను పోలీసులు విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శివ ప్రసాద్ రెడ్డి తో పాటు గిద్దలూరు వైసిపి ఇన్ ఛార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి స్థానిక నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## మృతదేహాన్ని సందర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

స్థానిక కంభం గవర్నమెంట్ హాస్పిటల్ నందున్న గాలి బ్రహ్మయ్య మృతదేహాన్ని శుక్రవారం గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు సందర్శించి నివాళి అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ లా కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్5): దేవరాజుఇుట్టు లో ఇుల ఎన్ఎస్ లా కళాశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోనయ్య రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోనయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఎందరో జీవితాల్లో ఒక ఉపాధ్యాయుడిగా వెలుఇునింపారని అంతేకాకుండా భారతజాతి ఇుర్వపడే విధంగా విదేశీ వ్యవహారాల్లో మన యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలిసే విధంగా ఆయన రాష్ట్రపతిగా ఉన్న కాలంలో దేశం ఇుర్వపడే విధంగా పనిచేస్తారని, గొప్ప జాతీయ వాదిగా మొదటి ఉప రాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా మంచి అధ్యాపకుడిగా ఆయన జీవితంలో ఎన్నో విజయాలు సాధించారు. అదేవిధంగా విద్యార్థులు కూడా తన తమ అనుభవాలను చిన్ననాటి నుంచి ఉపాధ్యాయులు అనేకులు వారి జీవితాల్లో ఏవిధంగా జీవితాలు తీర్చిదిద్దుకోవడానికి సహాయం చేసిన విషయాలను జ్ఞాపకం చేసుకొని వారి యొక్క ప్రియ ఇురువులను స్మరించుకుని సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోనయ్య, కళాశాల, ఏవో రమేష్ నాయక్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## హక్కులకై కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి




### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్5):

సిఐటియు పట్టణ 12వ మహాసభ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. మహాసభకు కే సుబ్బరాయుడు, ఎం లక్ష్మి అధ్యక్షత వహించగా మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభను ప్రారంభించారు. ముందుగా మహాసభల ప్రారంభ సూచకగా సిఐటియు జెండాను జి చెన్నకేశవులు ఎస్.కె నన్నేసా జెండాను ఎగురు వేయటం జరిగింది. మహాసభలో జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాల రాస్తున్నాయి పోరాడి సాధించుకున్న చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో వేతనాలు పెంచకుండా దోపిడీకి గురవుతున్నారని విమర్శించారు. జాతి సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాడుతున్న కార్మికుల మధ్య మతోన్మాద భావాలను రెచ్చగొట్టి కార్మికుల్లో చీలికలు తెస్తుందని, భారీ కేంద్ర ప్రభుత్వ సంస్థలైన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయటం, ప్లాంట్ లో పనిచేస్తున్న 5000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు అక్రమంగా తొలగించడాన్ని ఆయన వ్యతిరేకించారు.స్కీం వర్కర్లకు రెగ్యులర్ చేయాలని,కనీస వేతనం 26,000 ఇయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలపరితంగా నిత్యవసర వస్తువులు తీవ్రంగా పెరిగాయని అందుకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెరగటకపోవడంతో కార్మికుల పరిస్థితులు దుర్భరంగా మారాయని, ఆర్థిక అసమానతలు పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని హామీల అమలు కోసం కార్మిక వర్గం పోరాటానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని అన్నారు.అసంఘటిత రంగ కార్మికులైన బిల్డింగ్, ముఠా, ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎటువంటి షరతులు లేకుండా స్కీం వర్కర్లకు అమలు చేయాలని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాల నివసిస్తూ కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మహాసభలో కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, రైతు సంఘం జిల్లా నాయకులు డి సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఓ వీరారెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు కే సుబ్బరాయుడు కార్యదర్శి పి రుబెన్, చెన్నకేశవులు, బి కాశయ్య, ఎస్ఎం భాష, ఎం లక్ష్మికే రేణుక, జి శార,తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి సేవలు ఎనలేనివి




### - 11 మంది ఉపాధ్యాయులను సన్మానించిన యం ఈ ఓ ఆంజనేయులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్5):సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి వన్నె తెచ్చారని,దేశ ప్రథమ పౌరునిగా అంకితభావంతో పనిచేసి దేశ ప్రజల మన్ననలు పొందారని ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి పి.అంజనేయులు అన్నారు.శుక్రవారం స్థానిక శివాలయంలో ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ ఆధ్వర్యంలో మాజీ విద్యా కమిటి చైర్మన్ గోళ్ళ వీర వెంకట సుబ్బారావు ఆర్థిక సహకారంతో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ అధ్యక్షులు నానా నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధి గా హాజరైన యం ఈ ఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు శ్రమించి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, అకుంఠిత దీక్షతో పనిచేస్తూ ఉపాధ్యాయులు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మారుతున్న కాలంతో పాటు నూతన పద్ధతులు అవలంబిస్తూ విద్యార్థుల చదువు, నడవడిక లో మార్పు తేవాలని,అన్నారు.నేడు ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి పెద్దఎత్తున నిధులు ఖర్చు పెడుతుందని,మెగా డి.యస్.సి నిర్వహించి వేల మందిని టీచర్లు గా నియమిస్తోందని అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గోళ్ళ వీర వెంకట సుబ్బారావు ఆర్థిక సహకారంతో 11 మంది ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించడం గొప్ప విషయం అన్నారు.గోళ్ళ వీర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావి భారత పౌరులను తీర్చిదిద్దుతూ, నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారని అటువంటి గురువులను సత్కరించటం, పూజించడం సంతోష దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పి టి ఎల్ యు అధ్యక్షులు గుమ్మా రాజయ్య, యూ.టీ.ఎఫ్ నాయకులు పబ్బిశెట్టి రవికుమార్,యమ్. శ్రీనివాసులు, ఏపి.టి.ఎఫ్.నాయకులు శ్రీనివాసులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మస్తాన్ రావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుభాని, ప్రైవేట్ టీచర్స్ నాయకులు షేక్.అబ్దుల్లా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కార్యకర్తలకు చిరు సన్మానం

అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్5): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంగన్వాడి కార్యకర్తలు అయిన పి వెంకటరత్నం, సయ్యద్ శబ్నం, ఏ పద్మావతి లకు బాలాజీ సింగ్ శుక్రవారం చిరు సన్మానం నిర్వహించారు. తమకు సన్మానం చేసిన బాలాజీ సింగ్ కు అంగన్వాడీ కార్యకర్తలు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్5):ఈద్ మీలాదుల్ నబి పండుగ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చేయూతగా షేక్ షబానా నిత్యవసర సరుకులు, వస్త్రాలను అందించారు. పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ప్రాంతంలోని ఒక నిరుపేద కుటుంబానికి బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా తన ఉదార గుణంతో నిత్యావసర సరుకులు, వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగ పర్వదినాన పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో నేడు ఒక పేద కుటుంబానికి నా వంతు సహాయంగా నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పక్షవాతంతో బాధపడుతూ ఏ పని చేసుకోలేక కుటుంబ పోషణ గడవక ఇబ్బంది పడుతున్న మరో కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని కూడా అందించానని ఆమె తెలిపారు. ఇంటి యజమాని గుండె జబ్బుతో బాధపడుతూ మానసిక స్థితి బాగా లేని కూతురుతో ఆ తల్లి పడుతున్న ఇబ్బందులను చూసి ఆ కుటుంబానికి చేయూతను అందించడం నాకెంతో ఆనందంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## కటికే యోగానంద్ కు బీసీ,ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు సన్మానం



అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్5):శుక్రవారం సాయంత్రం రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి పొందిన కటికే యోగానంద్ ను బీసీ సంఘాల నాయకులు కే.వి. స్వామి కొండయ్య, గిద్దలూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అహమ్మద్ బాషా, షేక్ కరీం లు ఆయన స్వగృహం రాచర్లలో కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



# పారిశుద్ధ్యపు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ కె.ఎల్.ఎన్. రెడ్డి



అగ్ని న్యూస్,పొదిలి (సెప్టెంబర్ 5): గత పది రోజుల నుండి పొదిలి లో దోమల నివారణ కొరకు నిరంతరం స్ప్రేయింగ్ చేయడం, ఫాగ్గింగ్ చేయిస్తూఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా నిర్వర్తించి, దోమల బెడద నుండి ప్రజలను కొంతమేర కాపాడినందుకు శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కచ్చితంగా మనం దోమల నివారణ చేయాలనే ఉద్దేశంతో జిల్లా మలేరియా ఆఫీస్ వారు పొదిలి పురపాలక సంఘానికి ప్రత్యేకంగా మలాథియాన్ అబేట్, ఇతర కెమికల్స్ మనకు ఇవ్వవలసిన క్వాంటిటీ కంటే ఎక్కువ మోతాదులో ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా మలేరియా అధికారికి ప్రత్యేకంగా లిఖిత పూర్వకంగా మనం రిపీట్ చేయడంతో జిల్లా మలేరియా ఆఫీసర్ వారు స్పందించి మనకు అధిక మొత్తంలో దోమల నివారణ మందులు మనకు ఇవ్వడం జరిగిందనీ వాటిని మనం సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతో సిబ్బంది శ్రద్ధగా పనిచేయడం వల్ల ఈ ప్రోగ్రాం మనం సక్సెస్ చేసామని కమిషనర్ అన్నారు. అలాగే ఈ సైకిల్ కంటిన్యూగా కొనసాగాలని దోమల నివారణ కోసం స్ప్రేయింగ్ అనేది ఎంత ఖర్చైన పర్వాలేదు వాటి నివారించాలని ఉద్దేశంతోటి వాటికి ప్రాణాపాయం కూడా మనం తయారు చేయడం జరిగిందన్నారు. అలాగే పొదిలి సంఘం పరిధిలో ఉన్నటువంటి నేతపాలెం వాసులు గత 20 ఏళ్లకు పైబడి వారి యొక్క మురికి కాలువలు యొక్క సమస్య ఉన్నదని అప్పట్లో గ్రామపంచాయతీ కావచ్చు,ఇప్పట్లో మన పురపాలక సంఘం అయిన తర్వాత పురపాలక సంఘం కమిషనర్ కావచ్చు అనేకమంది ఆ డ్రైనేజ్ సమస్యను తీర్చాలని ఉద్దేశంతోటి ప్రయత్నం చేసినప్పటికీ కూడా వాళ్ళు సఫలీకృతం కాకపోగా కాలనీవాసులకు ఉన్నటువంటి సమస్యకు సరైన పరిష్కారం చూపలేకపోయారు. ప్రస్తుతం ఉన్నటువంటి మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి సంబంధిత నేత పాలెం వాసుల తోనూ నాయకులు గుడిపూడి మధుతో కలిసి ఆ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని ఉద్దేశంతోటి వీరందరితో మాట్లాడి ఈ సమస్కు ఒక పరిష్కారం కనుక్కోవాలని ఉద్దేశంతో డ్రైనేజ్, రోడ్డు రెండు కూడా గునుపూడి మధుతో సంప్రదింపులు చేసి డ్రైనేజ్ నిర్మించడం, అలాగే ఏవైతే వాటర్ ఇళ్ల మధ్య ఆగిపోయి ఉన్నాయో, గుంతలు పూడ్చడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి పరిసరాలు అన్నింటిలో కూడా ఉన్న ముళ్ళపొదలు, పిచ్చి మొక్కలు వీటన్నిటిని తొలగించి గుంతలు పూడ్చి ల్యాండ్ లెవెలింగ్ చేయడంతోనేతపాలెం పరిసరాలు రూపురేఖలు మార్చడం జరిగింది. వీటన్నిటికీ ప్రధాన కారణం ఒక పొదిలి పురపాలక సంఘం కమిషనర్ కేఎల్ రెడ్డి ఒకరే కాదు దీని వెనక గౌరవ మార్కాపురం ఎమ్మెల్యే బలం కాలనీవాసులు యొక్క సహకారం , గునుపూడి మధు సహకారం కూడా ఇందులో ఎంతో ఉన్నది. ఒక మంచి కార్యక్రమం చేపట్టాలంటే ఆ కార్యక్రమాన్ని నిర్వర్తించాలని కృతనిశ్చయం,సమయస్ఫూర్తి ఇద్దరినీ కన్విన్స్ చేయాలని ఉద్దేశం ఎప్పటికీ ఉంటుందో ఏ పని అయినా సక్సెస్ అయ్యేకి అవకాశాలు ఎక్కువ ఉంటాయని కమిషనర్ అన్నారు. నేతపాలెం డ్రైనేజి సమస్య విషయంలో అయితే పక్కాగా అమలు చేయడం వలనే ఈరోజు ఇంత పెద్ద సమస్యకి ఒక మంచి పరిష్కారం చూపించడం జరిగిందని స్థానిక నేతపాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే చిన్న బస్టాండ్ నుంచి ఒంగోలు వెళ్ళు ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణ యజమానులు మట్టి దిబ్బలు సన్షేడ్ వేసి రోడ్లపైకి రావడం వలన వాళ్ళ వ్యాపార సంస్థలకు కొనుగోలు చేయడానికి ఎవరైనా వచ్చినటువంటి కస్టమర్లు వారి యొక్క వాహనాలు దుకాణాల ముందు ఉంచడం వలన రోడ్డు ప్రధాన రోడ్డు మొత్తం ఈ పార్కింగ్ కోసం ఆక్రమణ చేయడం వలన ప్రధాన రహదారి మీద వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇలా అనేక మంది తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని ప్రజల నుంచి వచ్చినటువంటి విన్నపాన్ని దృష్టిలో పెట్టుకొని పొదిలి పురపాలక సంఘం మీద ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పి గౌరవ మార్కాపురం ఎమ్మెల్యే ఆలోచనకు అనుగుణంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని గౌరవ మార్కాపురం ఎమ్మెల్యే ఆదేశం మేరకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. మీరు గమనించి ఉంటారు ప్రజలందరూ కూడా ఈ విషయమై కొత్త బస్టాండ్ ఏరియాలో ఏదైతే ఈ ఆక్రమణలు తొలగించినప్పుడు కొంతమంది దుకాణదారులు బాధపడిన మాట వాస్తవం కొన్ని లక్షల మంది ప్రజలు ఆర్టీసీ బస్టాండ్ కు అనునిత్యం రావడం ప్రయాణికులు కావచ్చు మహిళలు కావచ్చు. వృద్ధులు ఉన్నారు చిన్న పిల్లలు ఉన్నారు ఎంతోమంది అనునిత్యం బస్టాండ్ వచ్చి వెళ్లి ఇలాంటి ఏరియాలో రోడ్డు ఆక్రమన చేసుకొని మట్టి దిబ్బలు వేసి షంషేడ్ వేసి వ్యాపారస్తులు వాళ్ళ యొక్క శ్రేయస్సు మాత్రం దృష్టిలో పెట్టుకుని ఉన్నారు గాని ప్రజల యొక్క బాధను ఏమాత్రం వీళ్ళు పట్టించుకోకపోగా పెడచెవిన పెట్టినందు వల్లే ఇన్ని రోజులు ప్రజలు వ్యాపారస్తుల యొక్క ఆగడాలని చేయలేకపోయారు. దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి పని చేయమని చెప్పేసి మార్కాపురం గౌరవ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కమిషనర్ షాపులు ముందున్నటువంటి ఆక్రమణలన్నీ తొలగించి ప్రజల యొక్క శ్రేయస్సుకు కృషి చేయడం జరిగింది. అదే విధానంలో ఒంగోలు రోడ్డులో కూడా ఈ ఆక్రములన్ని తొలగించి ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వారి కొరకు ఎమ్మెల్యే ఆదేశాలు ఏవైతే ఉన్నాయో దాని దృష్టిలో పెట్టుకుని ఈ రోడ్డు ఎంతో తొలగించి రోడ్డు మీద ఆగుతున్నటువంటి వాటర్ ఏదైతే ఉందో వాటిని తీసేయాలనే ఉద్దేశంతోటి ఆక్రమణలు తొలగించే పనులు ఒంగోలు రోడ్డులో మొదలు పెట్టడం జరిగినది. కాబట్టి ఒంగోలు ప్రధాన రోడ్డు ఇది పక్కన ఉన్నటువంటి వ్యాపార వర్గాల వారు పురపాలక సంఘం వారి ఆదేశాల కావచ్చు రిక్వెస్ట్ కావచ్చు మీరు అర్థం చేసుకొని పురపాలక పూర్తిగా సహకరించవలసిందిగా కోరడమైనది. ఇందులో ప్రజల కోసం చేస్తున్నటువంటి ఇలాంటి వచ్చేవి అయితే ఉన్నాయో ఈ సందర్భంగా ఎవరైనా అడ్డుకోవడం గానీ మరి ఏ ఇతర విధానంలో పనులు జరగకుండా అబ్జెక్షన్ చెప్తే మాత్రం ఎవ్వరిని వదిలిపెట్టడం జరగదని ప్రజల యొక్క శ్రేయస్సు కొరకు గట్టి నిర్ణయం తీసుకోవడం జరుగునని చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా కూడా చర్యలు తీసుకోవడం జరుగునని తెలియజేస్తున్నాం. దయచేసి ఇప్పటినుండి ఎవరు కూడా తప్పు చేయవద్దు తప్పు చేస్తే మాత్రం తప్పకుండా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగును. అందరూ గమనించగలరు అలాగే అందరు పురపాలక సంఘం వారికి కోఆపరేట్ చేయవలసిందిగా కోరుతున్నాం. ఏ పని చేసినా కూడా పురపాలక సంఘం వారు ప్రజల యొక్క శ్రేయస్సు దృష్టి పెట్టుకుని పని చేయడం జరుగుతుంది.



# ఈ నెల 7వ తేదీన శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం మూసివేత



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 5):ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం చంద్రగ్రహణం కారణంగా ఈ నెల 7 వ తేదీన మధ్యాహ్నం 1 గంటల నుంచి 8 వ తేది ఉదయం 5 గంటల వరకు మూసివేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీగిరి రాజు నరసింహ బాబు తెలిపారు. 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే భక్తులకి దర్శనం ఉంటుంది అని అయన తెలిపారు. 8 వ తేదీ ఉదయం 7 గంటల నుంచి తిరిగి దర్శనాలు ప్రారంభమవుతాయి అని అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
06 శనివారం , సెప్టెంబర్ 2025

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు గా ఎస్.వి. ఎల్. నారాయణ రావు





– ఘనంగా సత్కరించిన అధికారులు, ఆత్మీయులు

అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 5):

హనుమంతుని పాడు మండలం పెద్ద గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న ఎస్. వి. ఎల్. నారాయణ రావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు కు ఎంపిక అయ్యారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ, డి.ఈ.ఓ కిరణ్ కుమార్ ల నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు ను స్వీకరించారు.

వేసవి లో విద్యార్థులకు ఉచితంగా బాడ్మింటన్ శిక్షణ, వేద గణితం లోని చిట్కాలను ఉపయోగించి సులువు పద్ధతిలో విద్యార్థులు కు గణితం బోధించుట , కాంప్లెక్సు సమావేశాల్లో, ఉన్నత పాఠశాలల లో గణితావధానం నిర్వహించి గణిత ఉపాధ్యాయుల్లో వినూత్న బోధనా పద్ధతులను పెంపొందించుట, మండల స్థాయి, జిల్లా స్థాయిలో నిర్వహించే విద్యాగ్ వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విజేతలుగా నిలిపి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించే కృత్యాలను చేయించుట, మానసిక వికలాంగులకు ప్రతి ఆదివారం అల్పాహారం అందించి వారికి తోడ్పాటు ఇవ్వడం, ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేయుట, గోసంరక్షణ కోసం గోవులకు గ్రాశాన్ని అందించుట వంటి సామాజిక కార్యక్రమాలు చేయడం వల్ల నారాయణ రావుకి ఈ అవార్డ్ లభించింది.

ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం వచ్చినందుకు,కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ,మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీగిరి రాజు నరసింహ బాబు, కనిగిరి బ్రాహ్మణ సంఘ కల్యాణ మండపం చైర్మన్ ధూళిపాళ్ల వీరభద్రయ్య,బ్రాహ్మణ సంఘ రాష్ట్ర సెక్రటరీ సంగరాజు మనోజ్ పుర ప్రముఖులు, ఎంఈఓ సంఘం నాయకులు టి.కిషోర్ బాబు, జి.పెద్దిరాజు, యస్.రవణయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాలు, కె .రామ శర్మ , మాధవ శర్మ, టి.పెద్దిరెడ్డి , సంజీవ్, రమాశ్రీ , రాచపూడి జాన్ వెస్లీ మొదలగు వారు నారాయణ రావుకి అభినందనలు తెలిపారు . పెద గొల్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.నారాయణ రెడ్డి, సహ ఉపాద్యాయులు చెన్నారెడ్డి సార్,నారాయణమ్మ మేడమ్, జాన్సన్ ఐసాక్ , రాఘవయ్య , ఉమ మేడమ్ , రమణయ్య లు నారాయణ ని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి అభినందించారు.



# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్5): నగర పంచాయతీలోని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విశ్వభారతి హై స్కూల్ లో రామిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను మెమొంటోతో, దుశ్శాలువతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరు హిందీ ఉపాధ్యాయులుగా కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలోపని చేస్తున్నారు.వీరు తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. అంతేకాకుండా అత్యాధునిక బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారు. హిందీ విషయపరంగా ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పని చేయుచున్నారు. వీరు చేసిన విశిష్ట సేవలను గుర్తించి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వారు ఈ పురస్కారాన్ని ప్రధానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, గంజి వీరయ్య, స్వరూపారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి రంగస్వామి రెడ్డి, జయరావు, ఓబులేసు , శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శం



అగ్ని న్యూస్,కొమరోలు (సెప్టెంబర్ 5):

ఉపాధ్యాయులందరికి సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శం అని మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించారని,అయన భారతీయ తత్త్వవేత్త, రాజనీతిజ్ఞుడు, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా భారతదేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.రెండవ విద్యాశాఖ అధికారి బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ మారుమూల పల్లెలో జన్మించి దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదిగిన సర్వేపల్లి, ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం, మనమందరం ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ఉన్నత శిఖరాలు ఎదిగే స్థాయిలో తీర్చిదిద్దటమే మన లక్ష్యం అని గుర్తు చేశారు.అనంతరం సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు,సి ఆర్ పి లు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)